01ATP29_01ATP29.qxd 29-05-2023 PM 11:36 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 30 మే 2023 పేజీలు : 04


# మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం..

- సంక్షేమంతోపాటు శరవేగంగా అభివృద్ధి పనులు
- పూర్తిస్థాయిలో ఫోర్‌లైన్ పనులు పూర్తి చేసి ప్రజలకు అంకితం ఇస్తాం..
- పెండింగ్ పనుల పూర్తి చేసేందుకు ఫ్లైఓవర్‌పై రాకపోకలకు అనుమతి
- అనంత ఆధ్వర్యంలో హోరెత్తిన బైక్ ర్యాలీ



బైకుర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



ఫ్లైఓవర్‌పై భారీభారీ బైకు ర్యాలీతో వెళ్తున్న వైసీపీ శ్రేణులు

**అనంతపురం సిటీ, మే 29 ప్రభాతవార్త**

గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రజలు విశ్వసించి తమను గెలిపించారని ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నామని అనంతపురం అర్బన్ ఎ మ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు పూర్తి అయిన సందర్భంగా సోమవారం అర్బన్ ఎ మ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు భారీ బైక్‌ర్యాలీని నిర్వహించారు. బళ్లారి బైపాస్ నుంచినూతన ఫ్లైఓవర్ మీదుగా సప్తగిరి సర్కిల్, ఓల్డ్‌టౌన్ ఆర్ట్స్ కాలేజీ వరకు వేలాది బైకులతో భారీ ర్యాలీని నిర్వహించారు. బైకు ర్యాలీలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్వయంగా పాల్గొని పార్టీ శ్రేణులను ఉత్తేజం నింపారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఐవెస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏర్పడి నాలుగేళ్లు పూర్తి చేసుకుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తు 98 శాతం పైగా మేనిఫెస్టోలోని హామీలను అమలు పరిచి విశ్వసనీయతకు నిదర్శనంగా నిలుస్తున్నారన్నారు. అభివృద్ధితోపాటు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ప్రజా విశ్వసనీయతను చూరగొంటున్నారన్నారు. అదే విధంగా అర్బన్ నియోజకవర్గంలో సైతం గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.650 కోట్లతో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాన్ని నాలుగేళ్ల పాలనలోనేచేపటట్టం జరిగిందన్నారు. ఇప్పటికే 70 శాతంపైగా పనులు పూర్తి చేశ్శామని మరోనాలుగు నెలల్లో 100 శాతం పనులు పూర్తి అవుతాయన్నారు. దీంతోపాటు అనంత పురం నగరంలో బళ్లారి బైపాస్ నుంచి పంగల్ రోడ్డు వరకు 9.22 కిలోమీటర్ల పరిధిలో చేపడుతున్న నాలుగు వరుసల రహదారి పనులు ఇప్పటికే 80 శాతంపైగా పూర్తి అయ్యాయన్నారు. టవర్‌క్లాక్ ఫ్లైఓర్ పనులు కూడా పూర్తి చేశాం. ప్రజల సౌకర్యంకోసం ఫ్లైఓవర్‌పై వాహనాల రాకపోకలను అనుమతి స్తున్నామన్నారు. రైల్వే అండర్‌పాస్ పనులు పూర్తి కాగానే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, కేంద్ర మంత్రి నితిన్‌గట్కారిల చేతుల మీదుగా రోడ్డు పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. విలువలు, విశ్వసనీయతతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన చేపడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందుతుంటే తమకు రాజకీయ భవిష్యత్తులేదన్న భయంతో చంద్రబాబునాయుడు మరోమారు జిమ్మిక్కుల మేనిఫెస్టోతో ప్రజలను వంచించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గతంలో ఆల్సీ బాబుగా అధికారంలోకి వచ్చి ఏ ఒక్క హామీని అమలు పర్చనిచంద్రబాబునాయుడు ఎన్ని జిమ్మిక్కులు చేసినా రాష్ట్ర ప్రజలు నమ్మరని ఆయన స్పష్టం చేశారు. 2024 ఎన్నికల్లో సైతం వైఎస్ఆర్‌సిపి ప్రభంజనం కొనసాగుతుందని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైసీపీ ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# అక్కడ జగనే సీఎం..ఇక్కడ పెద్దారెడ్డే ఎమ్మెల్యే..!

- ప్రజల ఆశీర్వాద బలమే వారిని అందలమెక్కిస్తుంది..! - తాడిపత్రి బహిరంగ సభలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి







వేదికపై ఆసీనులైన అమాత్యులు , ప్రసంగిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉత్తేజం నింపిన ఎమ్మెల్యే పెద్దారెడ్డి ప్రసంగం

**తాడిపత్రి, మే 29, ప్రభాతవార్త:**

ప్రజల ఆశీర్వాద బలంతో రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, తాడిపత్రిలో ఎమ్మెల్యేగా కేతిరెడ్డి పెద్దారెడ్డి అవడం ఖాయమని అనంతపురం జిల్లా ఇన్‌చార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. తాడిపత్రిలో సోమవారం జరిగిన ఎమ్మెల్యే పెద్దారెడ్డి ప్రజా సంక్షేమయాత్ర ముగింపు సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎలాంటి ఫ్యాక్షన్ రాజకీయాలను ప్రోత్సహించకుండా ప్రజలను ఆకట్టుకునేలా పరిపాలన సాగిస్తుండటంతోనే కేతిరెడ్డి పెద్దారెడ్డికి అత్యధిక ప్రజాదరణ వస్తోందని మంత్రి అన్నారు. తాడిపత్రి రూరల్ పరిధిలోని గన్నెవారిపల్లెలో ఏర్పాటు చేసిన ముగింపు సభకు నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున జనం తరలివచ్చిన జనం అటు నాయకుల్లోనూ, ఇటు కార్యకర్తల్లోనూ నూతనోత్సాహం నింపింది. ఇటీవల మహానాడులో తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు పాత అబద్దాలకు మరికొన్ని కొత్త అబద్దాలను జతచేసి మేనిఫెస్టోను విడుదల చేశారని, వాటిని అమలు చేసే ఉద్దేశం ఆయనకు లేదని ప్రజలు గమనించాలని మంత్రి పెద్దిరెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ తనను ఫ్యాక్షనిస్టుగా చిత్రీకరించడానికి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి కరపత్రాలను పంపిణీ చేస్తున్నాడని, యల్లనూరు, పుట్లూరు మండలాల్లో ఫ్యాక్షన్‌కు ఆజ్యం పోసింది జేసీ సోదరులే అనే విషయం అందరికీ తెలుసని విమర్శించారు. తనను అభిమానించిన వారి కోసం, పార్టీ కోసం పనిచేసిన వారి కోసం మాత్రమే గతంలో ఫ్యాక్షన్ చేశానని, తన వ్యక్తిగతం కోసం చేయలేదని ఆయన అన్నారు. గత నాలుగేళ్లుగా నియోజకవర్గంలో ఒక్క రాజకీయ హత్యకాని, ఫ్యాక్షన్ గొడవలు గాని లేవంటే శాంతి భద్రతలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రజలు గమనించాలని ఆయన తెలిపారు. కరపత్రాల పంపిణీ చేస్తూ నీచ రాజకీయాలకు పాల్పడుతున్నాడని జేసీ ప్రభాకర్‌రెడ్డిపై ఎమ్మెల్యే నిప్పులు చెరిగారు. చంద్రబాబు మహానటుడని, సంక్షేమ పథకాలు అమలు చేస్తే రాష్ట్రం శ్రీలంక అవుతుందని ఎద్దేవా చేసిన నోటితోనే తాము అధికారంలోకి వస్తే మరిన్ని సంక్షేమ పథకాలు అమలుచేస్తామని బూటకపు మాటలు చెబుతున్నాడని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ విమర్శించారు. గుండెకు ఆపరేషన్ చేయించుకున్నా, రెండు మోకాళ్లకు శస్త్ర చికిత్సలు చేయించుకున్నా ప్రజలకు సంక్షేమ పాలన అందించాలనే లక్ష్యంతోనే మన ఎమ్మెల్యే శ్రమకోర్చి పాదయాత్రలు చేస్తున్నారని వైకాపా నాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. చంద్రబాబు అన్ని వర్గాలను నమ్మించి మోసం చేశారని, జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని జిల్లా పరిషత్ చైర్మన్ గిరిజమ్మ పేర్కొన్నారు. మహనాడులో చంద్రబాబు ఇచ్చిన హామీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, బాబు వస్తే జాబు వస్తుందని, మహిళలకు బంగారు నడిచి వస్తుందని మాయమాటలు చెబుతున్నాడని గుంతకల్లు ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి విమర్శించారు. ఈ మూడో విడత పాదయాత్ర పార్టీ కేడర్‌లో ఉత్సాహం రెట్టింపు చేసింది.

# స్పందన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించండి



స్పందన అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు



నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ళు వేగవంతం చేయాలని అధికారులకు సూచిస్తున్న జిల్లా కలెక్టర్

**శ్రీసత్యసాయిజిల్లా, మే 29, ప్రభాతవార్త ప్రతినిధి:**

స్పందన గ్రీవెన్స్ మరియు జగనన్నకు చెబుదాంలలో వచ్చిన అర్జీలను ఎప్పకప్పుడు పరిష్కరించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన విసి హాలునందు జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజల నుండి 204 అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, డిఆర్ఓ కొండయ్య, ఆర్‌డిఓ భాగ్యరేఖ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ డివిజన్, మండల స్థాయి అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ, గ్రీవెన్స్ రీ ఓపెన్ కాకుండా నాన్యమైన పరిష్కారం చూపించేలా అధికారలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గ్రీవెన్స్ పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఆయా శాఖల అధికారులు ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టి పెండింగ్‌లో ఉన్నవాటిని మానిటర్ చేస్తూ సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ విజయ్‌కుమార్, హౌసింగ్ పిడి చంద్రమౌళి రెడ్డి, పిఆర్ఎస్ఇ గోపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, డిఎంహెచ్ఓ డా.కృష్ణారెడ్డి, డిఇఓ మీనాక్షి, పట్టుపరిశ్రమ శాఖ జెడి పద్మమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ రషీద్‌ఖాన్, సర్వేఆఫ్ ల్యాండ్ రికార్డ్సు ఎడి రామకృష్ణ, ఎపిఎంఐపి పిడి సుదర్శన్, జిల్లా ఉద్యానవ శాఖ అధికారి చంద్రశేఖర్, డ్వామా పిడి రామాంజినేయులు, సోషల్ వెల్ఫేర్ శివరంగ ప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ళ నిర్మాణాల్లో కేటాయించిన లక్ష్యాలను పూర్తీ చేయండి

నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ళు పథకం క్రింద మంజూరైన ఇళ్ళ నిర్మాణాలలో లక్ష్యాలను పూర్తీ చేయాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. సోమవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో ఇళ్ళ నిర్మాణంపై హౌసింగ్, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, డిఆర్‌డిఎ డ్వామా, మెప్మా, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్‌లు తదితరులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 5 లక్షల టార్గెట్‌లో భాగంగా జిల్లాకు 15,697 ఇళ్ళు పూర్తీ చయాలని లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, వచ్చే 6,7 వారాల్లో పూర్తీ స్థాయి లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఇందులో ఇంకా 4,980 ఇళ్ళు గ్రౌండ్ కావాలని, మరో 7,375 ఇళ్ళు ప్రారంభంకాని దశలో ఉన్నాయన్నారు. లబ్ధిదారుడికి అందించిన ఇంటి స్థలం వద్దకు వారిని తీసుకెళ్ళి ఫోటో తీసి అప్‌లోడ్ చేస్తే స్టేజ్ కన్వర్షన్ జరుగుతుందని, ఈ ప్రక్రియను వెంటనే చేపట్టాలన్నారు. ఇది పూర్తీ చేస్తే లబ్ధిదారులకు రుణాలు త్వరితగతిన మంజూర చేసేందుకు వీలుంటుందని, ఆయా మండలాల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి మీదృష్టి వచ్చే సమస్యలను పరిష్కరించాలన్నారు. 100 ఇళ్ళకు ఎక్కువ ఉన్న లే ఔట్ల వద్ద అందరికీ కనబడేలా ఆర్చ్‌ల నిర్మాణం చేపట్టాలని, వన్‌టైం సెటిల్‌మెంట్‌కు సంబంధించి రీ వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో హౌసింగ్ పిడి చంద్రమౌళి రెడ్డి, పిఆర్ఎస్ఇ గోపాల్ రెడ్డి, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ రషీద్‌ఖాన్, గ్రామ, వార్డు సచివాలయాల కో-ఆర్డినేటర్ శివారెడ్డి, మండల ప్రత్యేక అధికారులు సుబ్బారావు, చంద్రశేఖర్, రమేష్, నిర్మల జ్యోతి, శివరంగ ప్రసాద్, రవీంద్రారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ఎంపిడిఓలు, తహాశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, హౌసింగ్ డిఇలు, ఎఇలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్‌లో 409 అర్జీలు

- రీ ఓపెన్ కేసుల్లో అర్జీ దారులు సంతృప్తి చెందేలా అధికారులు సమాధానం ఇవ్వాలి - జిల్లా స్థాయి అధికారులు తమ క్షేత్రస్థాయిలో సిబ్బందితో నిరంతరం మానిటర్ చేయాలి - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎం.గౌతమి, జాయింట్ కలెక్టర్, అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, మే 29 ప్రభాతవార్త**

జగనన్నకు చెబుతాం, స్పందన అర్జీలకు సంబంధించి రీ ఓపెన్ కేసుల్లో అర్జీ దారులు సంతృప్తి చెందేలా అధికారులు సమాధానం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి అధికారుల ను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన స్పందన గ్రీవెన్స్ కార్యక్రమం అనంతరం అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. స్పందన గ్రీవెన్స్ కార్యక్రమం లో 409 అర్జీలను ప్రజల నుండి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, ట్రైనీ కలెక్టర్ కుశాల్‌జైన్, డిఆర్ఓ గాయత్రిదేవి, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ శ్రీనివాసులు, అన్సెట్ సిఇఒ కేశవనాయుడు, ఆర్డీఓ మధుసూదన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో స్వీకరించే అర్జీలు సకాలంలో అధికారులు పరిష్కరిస్తున్నారన్నారు. అయితే అవి నాణ్యతా పరంగా మాత్రం బాగోలేదన్నారు. ఇందుకు జిల్లా అధికారులు నాణ్యతపై దృష్టి పెట్టకపోవడం, నిర్లక్ష్యం కారణంగా కనబడుతోందన్నారు. జగనన్నకు చెబుతాం కార్యక్రమంపై వర్క్‌షాపులు నిర్వహించి వారి సిబ్బందికి అర్జీల పరిష్కారంపై అవగాహన కల్పించాలని, షెడ్యూల్ ప్రకారం సంబంధిత అధికారులందరూ తప్పని సరిగా హాజరు కావాలన్నారు. అర్జీలన్నింటిని సకాలంలో నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ఏ ఒక్కటి గడువు దాటిన తరువాత పరిష్కరించరాదన్నారు. డిఎంహెచ్ఒకు అందిన ఒక అర్జీ గడువు దాటిన తరువాత కూడా పరిష్కరించకపోవడంతో షోకాజ్ నోటీసు జారీ చేయాలని డిఆర్ఒకు సూచించారు. జగనన్నకు చెబుతాం కార్యక్రమం ద్వారా ఎక్కువ మంది అర్జీదారులు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని ఇందుకు ప్రధానంగా అర్జీదారులు సంతృప్తి చెందేలా అధికారులు సమాధానం ఇవ్వడంలేదన్నారు. ప్రతి పిటిషన్‌పై సంపూర్ణ విచారణ చేపట్టి, వాటిని నాణ్యతగా పరిష్కరించి ఆ వివరాలను ఫోన్ చేసి అర్జీదారులకు తెలియచేయాలన్నారు. అప్పుడే వారు తమ అర్జీ పట్ల సంతృప్తిని వ్యక్తం చేయడం జరుగుతుందన్నారు. జిల్లా అధికారులు తమ క్షేత్రస్థాయి సిబ్బందితో పిటిషన్స్ పరిష్కారంపై నిరంతరం మానిటర్ చేయాలన్నారు. సోమవారం రాత్రి రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్ యు.హరిప్రసాద్‌రెడ్డి జిల్లాకు వస్తున్నారని, మంగళవారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్‌హాల్‌లో జిల్లా అధికారులతో సమావేశమవుతారన్నారు. సంబంధిత అధికారులు ఉదయం 9.45 గంటలకు హాజరు కావాలన్నారు. సమావేశం అనంతరం మంగళ, బుధవారాల్లో ప్రతిరోజు ఉదయం 11 గంటల నుండి కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో విచారణ నోటీసులు అందుకున్న దరఖాస్తులపై కమీషనర్ విచారణ చేపడతారన్నారు. జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ మాట్లాడుతూ ఆర్థికపరమైన అంశాలకు సంబంధించి అర్జీలపై పోర్టల్‌లో పేర్కొన్న ఆప్షన్స్‌ను డ్రాప్‌డౌన్‌లో సక్రమంగా ఎంచుకుని సెలెక్ట్ చేయగలిగితే జిల్లా అధికారుల లాగిన్ నుండి రాష్ట్రస్థాయి అధికారుల లాగిన్‌లోకి వెళుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## 31న ఎస్విజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ డ్రైవ్

**కళ్యాణదుర్గం, మే 29 ప్రభాతవార్త :** పట్టణంలోని స్థానిక ఎస్విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో జేకెసిలో ఈ నెల 31న బుధవారం నవభారత్ ఫెర్టిలైజర్స్ ఆధ్వర్యంలో జాబ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డా.డి.జయరామిరెడ్డి, డా.కె.మహేంద్రరావు జేకెసి కోఆర్డినేటర్‌లు పత్రిక ప్రకటనలో సోమవారం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జాబ్ డ్రైవ్‌లో సేల్స్ రిప్రెజెంటేటివ్ ఉద్యోగానికి వయస్సు 18 నుంచి 30 మధ్య ఉండాలి, టెన్త్, ఇంటర్మీడియెట్, డిగ్రీ చదిఉండాలని, జీతం రూ.10వేలతోపాటు ఇన్సెంటివ్, కమిషన్, అకామిడేషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. జాబ్ డ్రైవ్ 10:00 గంటల నుంచి జరుగుతుందని, కంపెనీ డిఎస్ఎం జగదీష్, డాక్టర్ కె.మహేంద్రరావు జెకెసి కోఆర్డినేటర్ తెలియజేశారు. మరికొన్ని వివరాల కొరకు 9705906621, 8374448848లో సంప్రదించాలని కోరారు.

## ప్రజలకు, ప్రభుత్వానికి వారధులు గ్రామ వాలెంటీర్లు

### - మార్కెట్ యార్డు చైర్మన్ తిమ్మరాజమ్మ



వాలెంటర్లకు ఇచ్చిన అవార్డులను చూపుతున్న దృశ్యం

**శెట్టూరు, మే 29 ప్రభాతవార్త :** ప్రభుత్వానికి, ప్రజలకు గ్రామ వాలెంటీర్లు వారధులని, వారి ద్వారానే అన్ని రకాల సంక్షేమ ప థకాలు సంపూర్ణంగా అందుతున్నాయని మార్కెట్ యార్డు చైర్మన్ తిమ్మరాజమ్మ అన్నారు. మండల పరిషత్ సమావేశం భవనంలో సోమవారం వాలెంటీర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఏర్పాటు ఏసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. జాతిపిత మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధన దిశగా సీఎం జగన్ పథకాలు ప్రవేశపెడుతున్నారని, ఇందులో భాగంగా సచివాలయ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న గ్రామ వాలెంటీర్లు దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. గత టీడీపీ ప్రభుత్వంలో సిఫార్సులుంటేనే పథకాలు అందేవని, ప్రస్తుతం అర్హతలు ఉంటే చాలు.. వాలెంటీర్లు లబ్దిదారుల ఇంటి వద్దకే వెళ్లి వివరాలు సేకరించి పథకాలు మంజూరు చేయిస్తున్నారని అన్నారు. మరోసారి జగనన్నను సీఎం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేద్దామన్నారు. కార్యక్రమంలో భాగంగా సేవావజ్ర, సేవారత్న, సేవామిత్ర అవార్డులు పొందిన వాలెంటీర్లకు శాలువాలు, ప్రశంసాపత్రాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపిడిఓ గంగావతి ఎంపిపి లక్ష్మిదేవి జడ్పిటిసి మంజునాథ్ సర్పంచులు విరుపాక్షి గౌడ్, ఈరన్న, నాగరాజు, మండల కన్వీనర్ శివన్న యాదవ్, వైఎస్ ఆర్సిపి మాజీ మండల కన్వీనర్ సోమనాథ్‌రెడ్డి, ముత్యాలు, ఎంపిటిసిలు, గ్రామ సచివాలయ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శిలు గ్రామ వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యాధికారి ప్రథమ చికిత్సతో త్రుటిలో తప్పిన ప్రాణాపాయం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**శెట్టూరు, మే 29 ప్రభాతవార్త :** బ్రహ్మసముద్రం మండలం సంతేకొండాపురం గ్రామానికి చెందిన చన్నమల్లప్ప (50) తన కుమార్తెతో స్వగ్రామం నుంచి కళ్యాణదుర్గంకు తన ద్విచక్రవాహనంపై వెళుతుండగా శెట్టూరు మండలం. మంగంపల్లిలోని పాఠశాల దగ్గరకు రాగానే హఠాత్తుగా గుండెపోటు రావడంతో నెమ్మదిగా వాహనం ఆపి అలాగే రోడ్డు మీద కూలబడిపోయాడు. ఈ సన్నివేశం చూసినా స్థానికులు వెంటనే గ్రామంలో పక్కనే ఏర్పటు చేసిన ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ 104 సేవ కార్యక్రమంలో ఉన్న శెట్టూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వేణు కార్తికేయ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే వైద్యాధికారి పరుగుపరుగున తన సిబ్బందితో అక్కడికి చేరుకుని అతడిని ఒక పక్కగా కూర్చో బెట్టి బిపి, హల్చ్, షుగర్ లెవెల్స్ పరీక్ష చేసి ప్రాణాపాయం నుంచి తప్పించి ప్రథమచికిత్స అందజేశారు. అనంతరం అత్యవసర విభాగం 108 ఫోన్ చేసి త్వరగా రమ్మనిచెప్పి సకాలంలో అతడిని వాహనంలో ఎక్కించి సమీప కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలోఎంఎల్‌హెచ్‌పి నమ్రత, ఎఎస్ఎం ఉమ, హెల్త్ అసిస్టెంట్ జాన్సన్, 104 సిబ్బంది సునీల్, మల్లికార్జున, ఆశావర్కర్ యశోధ, పాఠశాల ఉపాధ్యాయురాలు శిల్పలత, స్థానికులు పాల్గొన్నారు.

## సమాజానికి చేతనైనంత సేవ చేయడం ద్వారా సంతృప్తి

### -మేజర్ పంచాయతీ 15వ వార్డు సభ్యుడు వశికేరి మల్లికార్జున

### -తన తండ్రి వర్ధంతి సందర్బంగా పలు సేవా కార్యక్రమాలు



సచివాలయం-5కు 10వేల రూపాయలు విలువచేసే డివైజులను అందిస్తున్న 15వ వార్డు సభ్యుడు వశికేరి మల్లికార్జున

**ఉరవకొండ, మే 29 ప్రభాతవార్త :** తోటి వారికి, సమాజానికి చేతనైనంత సేవ చేయడం ద్వారా సంతృప్తి లభిస్తోందని ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ 15వ వార్డు సభ్యుడు, దివంగత మాజీ ఎమ్మెల్యే వి.గోపినాథ్ మనవడు వశికేరి మల్లికార్జున అన్నారు. తన తండ్రి దివంగత వశికేరి రాజగోపాల్ 11వ వర్ధంతి సందర్బంగా ఆయన సోమవారం ఉరవకొండ పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. 5వ సచివాలయానికి దాదాపు 10వేల రూపాయలు విలువచేసే



మదరసాలో విద్యార్థులకు అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

4 బయోమెట్రిక్ డివైజనులను సచివాలయ సంక్షేమ కార్యదర్శి పవన్‌ను అందజేశారు. అనంతరం అనంతపురం-బళ్లారి జాతీయ రహదారి పక్కన పట్టణ బైపాస్‌లోగల మదరసాలో విద్యనభ్యశిస్తున్న విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వశికేరి మల్లికార్జున మాట్లాడుతూ తాత దివంగత మాజీ ఎమ్మెల్యే వి.గోపినాథ్ అడుగుజాడల్లో నడిచి ప్రజలకు ఉపయోగపడాలన్నదే తన ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో వశికేరి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిట్టర్లుగా ఉపాధి పొందడానికి ఉచిత శిక్షణ

### - ప్రాజెక్ట్ డైరెక్టర్ సుదర్శన్

**లేపాక్షి, మే 29 ప్రభాతవార్త :** శ్రీసత్యసాయి జిల్లాలో ఏపిఎంఐపి, ఉద్యానశాఖ ద్వారా ఫిట్టర్లుగా ఉపాధి పొందడానికి డ్రిప్, స్ప్రింక్లర్ ఇరిగేషన్‌లో ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు ఏపిఎంఐపి ప్రాజెక్ట్ డైరెక్టర్ సుదర్శన్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి డ్రిప్, స్పింక ల్లర్ల కోసం 10 వేల హెక్టార్లు టార్గెట్ నిర్దేశించిందని ఆయన పేర్కొన్నారు. డ్రిప్, స్ప్రింక్లర్లు ఫిట్టింగ్స్ (అమర్చుట) విషయంలో జిల్లా అంతటా ఫిట్టర్ల కొరత వున్నందున డ్రిప్ పరికరాలు అమర్చడంపై ప్రభుత్వం నిరుద్యోగ యువకులకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. 25 డ్రిప్ కంపెనీల్లో శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ శిక్షణకు దరఖాస్తు చేయడానికి 10వ తరగతి ఉత్తీర్ణులై వుండాలని, 18 సంవత్సరాలుపైబడిన వారు అర్హులన్నారు. మరిన్ని వివరాలకు 7995010095, 6309928360కు సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

## పాత మట్టి మిద్దె కూలి వ్యక్తికి తీవ్ర గాయాలు



మట్టి మిద్దె కూలిన దృశ్యం

**బొమ్మనహాళ్, మే 29 ప్రభాతవార్త :** మండల పరిధిలోని నిద్దరాంవురం గ్రామంలో నివాసం ఉండే వీరేష్ (50) తన పాత మట్టి మిద్దె కూలి తీవ్ర గాయాలు అయినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు.. సోమవారం సాయంత్రం భారీగా గాలి వానలు, చెదురు మొదురు వర్షం కురిసిందని ఆ ప్రభావానికి పాత మట్టి మిద్దె కూలడంతో గాయాలైనట్లు వారు తెలిపారు. సోమవారం ఉదయం కుటుంబ సభ్యులు వ్యవసాయ కూలీ పనులకు వెళ్లిన సమయంలో ఇంటిలో ఒక్కరే ఉన్న సమయంలో ఈ సంఘటన జరిగిందని గ్రామస్తులు తెలిపారు. గాయాలకు గురైన వీరేష్‌ను బొలేరో పికప్ వ్యాన్ సహాయంతో బళ్లారికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో ఒక్కసారిగా శబ్దం రావడం వల్ల గ్రామస్తులు భయాందోళనకు గురైనట్లు వారు తెలిపారు. నష్టపోయిన వీరేష్‌ను ప్రభుత్వం ఆదుకోవాలని, అధికారులు సంఘటనా స్థలాన్ని సందర్శించి సహాయం అందించాలని కోరారు.



తీవ్ర గాయాలపాలైన వీరేష్

## హిందూసంఘాల ర్యాలీ



కమీషనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న హిందూ సంఘాలు

**హిందూపురం, మే 29 ప్రభాతవార్త :** పట్టణంలోని ఆర్‌పిజిటి రోడ్డు పేరును ఈద్గా వీధిగా మార్చాలని మున్సిపల్ అజెండాలో పొందుపర్చడాన్ని ఖండిస్తూ సోమవారం హిందూ సంఘాలు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం మున్సిపల్ కమీషనర్ ప్రమోద్ కుమార్, మున్సిపల్‌చైర్ పర్సన్ ఇంద్రజ, ఇన్‌చార్జ్ తహాశీల్దార్ ప్రసాద్‌కు హిందూసంఘాల వారు వినతిపత్రాలను అందచేశారు. సదరు రోడ్డులో అన్ని మతాల వారు నివసిస్తున్నారని ఒక మతం ఆధారంగా పేరు మారిస్తే ప్రశాంతంగావున్న పట్టణంలో విఘాతంకలుగుతుందన్నారు. నాయకులు, అధికారులు పట్టణ అభివృద్ధిపై దృష్టి సారించడం మాని వీధిపేర్లు మార్చడం ఏంటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రమేష్‌రెడ్డి, 11వవార్డు కౌన్సిలర్ అంజలి, వైటిపి శ్రీనివాసులు, పార్థసారధి, ఆదర్శ్‌కుమార్, రవితేజారెడ్డి, హిందూసంఘాలు, ధన్‌రోడ్డు బైలాంజయనేయస్వామి ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

## గౌరిబిదనూరు ఎమ్మెల్యేను కలిసిన విద్యార్థిసంఘం నాయకులు



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న రవికుమార్

**హిందూపురం టౌన్, మే 29 ప్రభాతవార్త :** కర్ణాటక రాష్ట్రం గౌరిబిదనూరు ఎమ్మెల్యే పుట్టుస్వామిగౌడ్ ను సోమవారం హిందూపురం ఎంఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకుడు రవికుమార్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో పుట్టుస్వామిగౌడ్ గెలుపొందడంతో గౌరిబిదనూరులో ఏర్పాటు చేసిన అభినందనసభలో రవికుమార్ పాల్గొని ఎమ్మెల్యేను సన్మానించారు.

## వేరుశనక్కాయలు పంపిణీ చేసిన జడ్పిటిసి మమత

**బెలుగుప్ప, మే 29 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో వ్యవసాయ కార్యాలయంలో సోమవారం రైతులకు వేరుశనక్కాయలను జడ్పిటిసి మమత పంపిణీ చేశారు. మండలానికి 1800 క్వింటాళ్లు మంజూరు చేశారు. 40శాతం సబ్సిడితో రైతులకు అందిస్తున్నారని, కావాల్సిన వారు ఆర్బికె కేంద్రాల్లోరిజిస్ట్రేషన్ చేసుకుని, రైతు భరోసా కేంద్రాల్లో తీసుకోవాలని తెలిపారు. అందులో భాగంగా ఎల్ఆర్‌జి రకంకి, కంది విత్తనాలు కూడా రైతులకు అందుబాటులో ఉంటాయని కావాల్సిన రైతులు తీసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెలుగుప్ప సర్పంచు సాలిబాయి, నక్కలపల్లి సర్పంచు రామిరెడ్డి, త్రిలోక్‌నాథ్‌రెడ్డి, పురుషోత్తం, కరుణాకర్, తిప్పేస్వామినాయక్, వ్యవసాయ అధికారి పృథ్యుసాగర్, వ్యవసాయానికి సంబంధించిన అధికారి శిల్పా, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల డిమాండ్ల సాధనకై రిలే దీక్షలు



సమావేశంలో మాట్లాడుతున్న తాలూకా అధ్యక్షులు ఉపాధ్యాయుడు భూతన్న

**మడకశిర టౌన్, మే 29 ప్రభాతవార్త :** ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ దృష్ట్యా తమ నైతిక హక్కుల సాధనకై డిమాండ్లను సాధించుకోవడం కోసం సోమవారం రిలే దీక్షకు ఉద్యోగ సంఘాలు తలపెట్టాయి. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్.సూర్యనారాయణ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఉద్యోగుల ప్రధాన డిమాండ్ల సాధనలో భాగంగా సిపిఎస్ రద్దు, ప్రతి నెల 1వ తేది జీతభత్యాలు చెల్లించేలాచట్టం చేయుట, పదకొండవ పిఆర్‌సి అమలులో ఆర్థిక పరమైన బకాయిలను తక్షణమే విడుదల చేయాలి దాదాపు 200 డిమాండ్ల సాధనకై ఉద్యమించినట్లు వారు తెలపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ తాలూకా అధ్యక్షులు హహలింగప్ప, ఏపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు లతా రామకృష్ణ, బిఎడ్ అసోషియేషన్ జిల్లాకార్యదర్శి ఉమేష్, రామకృష్ణ, ఎస్‌టియు జిల్లా కార్యదర్శి శివకుమార్‌లు పాల్గొన్నారు.

## విత్తన వేరుశనగ నాణ్యతపై రాజీలేదు

### -ప్రభుత్వ రాయితీని రైతులు సద్వినియోగంచేసుకోవాలి

### -జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

**శ్రీసత్యసాయి జిల్లా, మే 29, ప్రభాతవార్త ప్రతినిధి:**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

జిల్లాలో అధికంగా పండించే విత్తన వేరుశనగ కాయల నాణ్యతపై రాజీపడే ప్రసక్తేలేదని, పొరపాటున ఎక్కడైనా క్వాలిటీ, క్వాంటిటి లో తేడా కనిపిస్తే రైతులు సంబంధిత వ్యవసాయాధికారిని అడగి నాణ్యమైన విత్తనం తీసుకెళ్ళాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు స్పష్టం చేశారు. సోమవారం పుట్టపర్తి పట్టణంలోని జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయం వద్ద రాయితీపై విత్తన వేరుశనగ కాయల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్‌తో పాటు స్థానిక శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, జిల్లా అగ్రిఅడ్వైజరీ బోర్డు చైర్మన్ రమణారెడ్డి, తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వేరుశనగ విత్తనం నాణ్యత చాలా బాగుందని, అపోహలను సృష్టిస్తే రైతులు ఎవరూ నమ్మవద్దన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. శ్రీసత్యసాయి జిల్లాకు లక్ష క్వింటాళ్ళ వేరుశనగ విత్తనకాయలు అవసరం కాగా ఇప్పటికే 40 వేల క్వింటాళ్ళు వరకు వచ్చిందని, ఎక్కడా కొరత రాకుండా మిగిలిన విత్తనం కూడా వస్తుందని, వేరుశన ప్రొసెసింగ్ యూనిటుల రాత్రి, పగలు తేడా లేకుండా పనిచేస్తున్నాయన్నారు. జిల్లాలోని కదిరి, ధర్మవరం ప్రొసెసింగ్ యూనిట్ల నుండి కూడా అనంతపురం జిల్లాకు సైతం విత్తన సరఫరా పెరిగిందని, రైతులు ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. అనంతరం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం మంచి నాణ్యమైన విత్తనం అందిస్తున్నదని, జగన్ అధికారం చేపట్టినప్పటి నుండి వర్షాలు బాగా కురిసి భూగర్భజలాలు పెరిగాయని, జగనన్న ప్రభుత్వం వ్యవసాయానికి పెద్ద పీట వేస్తోందన్నారు. ప్రభుత్వం అందించిన రాయితీ వేరుశనగ విత్తనాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, ఆర్‌డిఓ భాగ్యరేఖ, తహశీల్దార్ నవీన్‌కుమార్, ఎడిఎ విద్యావతి, ఎంపిపి రమణారెడ్డి, మార్క్‌ఫెడ్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



విత్తనకాయలను రైతులకు అందిస్తున్న దృశ్యం

## అర్హులైన ప్రతి ఒక్కరికీ అక్రిడేషన్లు

### - మొదటి విడత క్రింద 270 కార్డులు మంజూరు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

**పుట్టపర్తిరూరల్, మే 29, ప్రభాతవార్త :** వివిద ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థల్లో పని చేస్తున్న అర్హులైన ప్రతి ఒక్కరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ వి.అరుణ్‌బాబు తెలియజేశారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ తన ఛాంబర్ నందు 2023-24 సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వం జర్నలిస్టులకు అందజేస్తున్న నూతన అక్రిడేషన్ కార్డుల జారీ ప్రక్రియకు సంబంధించి జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు సంవత్సరాల కాలపరిమితితో అక్రిడేషన్ల మంజూరు నిమిత్తం జివో 38ను జారీ చేయడంజరిగిందని, ఈ జీవోను అనుసరించి జిఆల్లలో మీడియా అక్రిడేషన్ కమిటీ ద్వారా నిబంధనల మేరకు దరఖాస్తులు సమర్పించిన ప్రతి ఒక్కరికీ అక్రిడేషన్ కార్డులు అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో పని చేస్తే ప్రింట్, ఎలక్ట్రానిక్, పిరియాడికల్, ఫ్రీలాన్సర్, వెటరన్ పాత్రికేయులు అన్ని నంబంధనలు పూర్తీ చేసిన వారికి 270 అక్రిడేషన్లను మొదటి విడత క్రింద త్వరలోనే మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం అక్రిడేషన్లు మంజూరు కాని వారికి జీవోలోని నిబంధనల మేరకు సంబంధిత డాక్యుమెంట్లను అన్ని అన్లైన్ ద్వారా సమర్పించిన పిదప కమిటీ సమావేశంలో పరిశీలించి అక్రిడేషన్ల మంజూరుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఉమ్మడి జిల్లాలోని జర్నలిస్టుల బస్‌పాసులు ఎలిజిబుల్ అయ్యేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళాలని ఆర్‌టిసి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ కన్వీనర్,జిల్లా పౌర సమాచార సంబంధాల అధికారి ఎన్.వేలాయుధం, డిఎంహెచ్ఓ డా.కృష్ణారెడ్డి, హౌసింగ్ పిడి చంద్రమౌళి రెడ్డి, జిల్లా కార్మిక శాఖ అధికారి సూర్యనారాయణ, ఎపిఎస్ఆర్‌టిసి రీజనల్ మేనేజర్ మధుసూధన్, జిల్లా మీడియా ఆక్రిడేషన్ కమిటీ సభ్యులు రాజేష్, పులయ్య, రామాంజులు, ఉదయభాను, ఐఅండ్‌పిఆర్ ఎపిఆర్ఓ ఫక్రుద్దీన్, పిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హాజరైన అధికారులు, జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులు

## విత్తన వేరుశనగ కాయల పంపిణీ

**కొత్తచెరువు, మే 29, ప్రభాతవార్త :** మండల పరిధిలో మీర్జాపురం, కొడపగానిపల్లి, కొత్తచెరువు ఆర్‌బికె కేంద్రాలలో విత్తనవేరుశనగ కాయల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు ఆవుటాల రమణారెడ్డి, మండల వ్యవసాయాధికారి నటరాజ్ ఆధ్వర్యంలో సోమవారం పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా 9 ఆర్‌బికె కేంద్రాలలోల 350 మంది రైతులు, 1050 వేరుశన విత్తన కాయల బ్యాగులను పంపిణీ చేసినట్లు ఎఓ నటరాజ్ తెలియజేశారు. మండలానికి 2,274 వేరుశన బ్యాగులు అవసరమౌతాయని, రైతులు నమోదుచేసుకున్న మేరకు వీటిని పంపిణీ చేయనున్నట్లు తెలియజేశారు. ఇంకా ఏమైనా కొరత ఉంటే తదుపరి కూడా విత్తనకాయలను సరఫరా చేయడం జరుగుతుందన్నారు. 75 శాతం నాణ్యతతో ఈ విత్తన కాయలను పంపిణీ చేస్తున్నట్లు ఎఓ తెలియజేశారు. కె-6, లేపాక్షికదిరి-1812 రకం విత్తనకాయలను పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మీర్జాపురం సర్పంచ్ చెన్నారెడ్డి, కొడపగానిపల్లి సర్పంచ్ అలివేళమ్మ, తిరుమలదేవరపల్లి సర్పంచ్ కేశవరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాంభూపాల్ రెడ్డి, కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, రెడ్డప్పరెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, పోతిరెడ్డి, ఎంపిటిసి రమణారెడ్డి, కేశవరెడ్డి, కేశాపురం సింగిల్ విండో ప్రెసిడెంట్ రఘునాథ్ రెడ్డి, రిటైర్డ్ టీచర్ నరసింహారెడ్డి, మల్లికార్జున, వైస్ ఎంపిపి సరళ, ఎంపిటిసి రఫి, ఎఇఓ ఉపేంద్రారెడ్డి, విఎఎలు అశ్విని, కౌసిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిఏపీఓగా వెంకటేష్‌నాయక్

**కనగానపల్లి, మే 29 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం ఉపాధి ఏపిఓగా వెంకటేష్ నాయక్ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈయన అనంతపురం జిల్లా వజ్రకరూరు ఏపీఓగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి రావడం జరిగింది. ఇక్కడ పని చేస్తున్న ఏపీఓ సుధాకర్, అనంతపురం డ్వామా ఆఫీస్‌కు బదిలీ అయ్యారు. నూతన ఏపీఓ వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ.. ఉపాధి కూలీలకు పనులు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని ఉపాధి కూలీల సమస్యల పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

## సబ్సిడి విత్తన వేరుశనగ పంపిణీ



స్థానిక ప్రజా ప్రతినిధులు విత్తన వేరుశనగ పంపిణీ చేస్తున్న దృశ్యం

**శెట్టూరు, మే 29 ప్రభాతవార్త :** మండల పరిధిలోని స్థానిక ఆర్‌బికె సెంటర్‌లో సోమవారం రైతులకు నాణ్యమైన విత్తన వేరుశనగను స్థానిక ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ అధికారులు స్థానిక సచివాలయ సిబ్బంది విత్తన వేరుశనగ రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానికప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో విత్తన వేరుశనగ కావాలంటే ఉదయం 4:00 గంటలకు వచ్చి క్యూలో నిల్చోవాల్సి ఉండేదన్నారు. కానీ జగన్ వచ్చిన తర్వాత ఆ పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం మార్కెట్‌యార్డు చైర్మన్ తిమ్మరాజమ్మ, స్థానిక ఎంపిపి లక్ష్మిదేవి, జడ్పిటిసి కె.మంజునాథ్, సర్పంచు కుమార్, మాజీ సర్పంచు బొమ్మాజీ రమేష్, వైఎస్ఆర్‌సిపి మాజీ మండల కన్వీనర్ సోమనాథ్‌రెడ్డి, హరినాథరెడ్డి, రామకృష్ణ, వీరభద్ర, చటాకుల రామాంజినేయులు, వ్యవసాయ అధికారి సంధ్యకుమారి, ఏఈఓ ఆంజినేయులు, స్థానిక రైతులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైకాపా రెండు వర్గీయుల ఘర్షణ



ఘర్షణ పడుతున్న దృశ్యం

**కనగానపల్లి, మే 29 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ఎంపిపి ఛాంబర్‌లో సోమవారం కోనాపురం గ్రామంలో వైసీపీ రెండు వర్గీయులు ఉపాధిమామీ బిల్లుల విషయంలో వివాదాల తలెత్తడంతో మండల వైసీపీ నాయకులు రెండు వర్గాలను కలుపుకుని మాట్లాడుతుండగా కోనాపురం ఎంపిటిసి రాజేశ్వరి భర్త వినోద్ మాట్లాడుతూ.. గ్రామంలో ప్రజా ప్రతినిధిగా ఏ పని చేయాలన్నా పార్టీలోనే ఉండి అడ్డ తగులుతున్నారని ఫీల్డ్ అసిస్టెంట్ వర్గం ఉపాధి బిల్లులు ఎక్కువ చేసుకున్నా తాము అడ్డు తగలలేదని మండల వైసీపీ నాయకులకు చెబుతుండగా భారీ ఎత్తున ఇరు వర్గాలు వాగ్వాదం చేసుకుంటుండగా ఫీల్డ్ అసిస్టెంట్ వర్గీయుడు ఎంపిటిసి భర్త వినోద్‌పై చేయి చేసుకోవడంతో ఎంపిడిఓ కార్యాలయం వద్ద రెండు వర్గాలు బాహాబాహీకి దిగారు. రెండు వర్గాలు గ్రూపులుగా ఏర్పడి చెప్పులతో కొట్టుకొని అంతటితో ఆగకుండా ఒకరిని ఒకరు తన్నుకున్నారు. ఇదంతా చూసిన అధికారులు నివ్వెరపోయారు. పోలీసులు అక్కడే ఉన్నప్పటికీ ప్రేక్షకపాత్ర వహజంచారే తప్ప ఇరు వర్గాలను చెదరొట్టేప్రయత్నం చేయలేదని అక్కడున్న కొందరు వైసీపీ నాయకులు అనుకోవడం కొసమెరుపు.

## గుర్తుతెలియని లగేజి ఆటో దగ్ధం

**లేపాక్షి, మే 29 ప్రభాత వార్త :** మండల కేంద్రమైన లేపాక్షిలోని గలిబిపల్లి క్రాస్ సమీపంలో జాతీయ రహదారిపై గుర్తుతెలియని లగేజి ఆటో అగ్నికి ఆహుతైంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. సోమవారం సాయంత్రం జాతీయ రహదారిపై జవహర్ నవోదయ విద్యాలయంకు సమీపంలో ఒక లగేజి ఆటో హిందూపురం వైపుగా వెళుతుందన్నారు. అయితే ప్రమాదవశాత్తు ఆటోకు నిప్పు అంటుకోవడంతో డ్రైవర్‌తో పాటు ఆటోలో వున్న వ్యక్తి ఆటో నుండి కిందకు దిగి పరారయ్యారు. ఆటో ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతైందా అన్న విషయం డ్రైవర్ దొరికిన తరువాత తెలుస్తుందని పోలీసులు తెలిపారు. రహదారిపై ఆటో అగ్నికి ఆహుతవుతున్న విషయాన్ని తెలుసుకున్న పోలీసులు ఒక వాటర్‌ట్యాంకర్‌ను పిలిపించి మంటలను పూర్తిగా ఆర్పివేశారు.



కాలిపోతున్న ఆటో

## స్పందనకు 46 పిటిషన్లు



స్పందన అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి

**పుట్టపర్తి, మే 29, ప్రభాతవార్త :** శ్రీసత్యసాయి జిల్లా పోలీస్ కార్యాల నందు ఎస్.పి. ఎస్.వి.మాధవ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన స్పందన కార్యక్రమం నందు జిల్లా నలుమలూల నుండి విచ్చేసిన ప్రజల నుండి 46 పిటిషన్లు వచ్చాయి. జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డితో పాటు నూతన ఎఎస్పి ఎన్.విష్ణు ఈ స్పందన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భగా జిల్లా ఎస్పి ప్రజల నుండి అర్జీలు స్వీకరించి వారి సమస్యలను సావధానంగా విని వెంటనే పరిష్కారం చూపాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ప్రేమికుల సమస్యలు, రస్తావివాదాలు, కుటుంబ కలహాలు, అదనపు కట్నం కోసం భర్త లేదా అత్తారింటి వేధింపులు, భూవివాదాలు, ఉద్యోగ మోసాలు, ఆర్థిక మోసాలు, సైబర్ నేరాలు తదితర సమస్యలను ప్రజలు ఎస్పి దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో దిశ డిఎస్‌పి వరప్రసాద్, సెబ్ సిఐ రవీందర్ రెడ్డి, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన ఎఎస్‌పిగా బాధ్యత స్వీకరించిన ఎన్.విష్ణు



జిల్లా ఎస్‌పికి పుష్పగుచ్చం అందిస్తున్న నూతన అదనపు ఎస్‌పి ఎన్.విష్ణు

**పుట్టపర్తి, మే 29, ప్రభాతవార్త :** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సాధారణ బదిలీలలో భాగంగా శ్రీసత్యసాయి జిల్లా ఎఎస్‌పిగా పని చేస్తున్న కె.వి.రామకృష్ణప్రసాద్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో విజయవాడ సెబ్ హెడ్‌క్వార్టర్స్ నందు డిఎస్‌పిగా పని చేస్తున్న ఎన్.విష్ణు పదోన్నతిపై శ్రీసత్యసాయి జిల్లా అదనపు ఎస్‌పిగా నియమితులయ్యారు. దీంతో సోమవారం ఆయన తన ఛాంబర్ నందు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్‌పి ఎస్.వి. మాధవ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చం అందించారు. ఈయన 1989లో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పోలీస్ శాఖలో చేరారు. విజయనగరంలో ఎస్‌గా, అనంతరం పదోన్నతిపై ఎకాకుళం పాలకొండ సర్కిల్, ఇంటెలిజెన్స్ నందు సిఐగా, విజిలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్‌లో డిప్యూటేషన్‌పై సిబిఐలో సిఐగా విధులు నిర్వహించారు. అనంరతం 2010లో డిఎస్‌పిగా పదోన్నతి పొందారు. ఇంటెలిజెన్స్ నందు,విజయవాడలో ఎసిబి డిఎస్‌పిగా, హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఎసిపిగా, విశాఖపట్నం నందు స్పెషల్ బ్రాంచ్ ఎసిపిగా, మంగళగిరి సిఐడి హెడ్ క్వార్టర్స్ నందు డిఎస్‌పిగా, విజయవాడ సెబ్‌కార్యాలయంలో డిఎస్‌పిగా విదులునిర్వరిస్తూ పదోన్నతిపై శ్రీసత్యసాయి జిల్లాకు రావడంజరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో తనవంతు కృషి చేస్తానని, విధి నిర్వహణలో క్రింద స్థాయి సిబ్బందిని సమన్వయం చేసుకొని ముందుకెళతానని తెలియజేశారు. బాధ్యతల స్వీకరణ అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది ఎఆర్ డిఎస్పి జడ్.విజయ్‌కుమార్, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, ఇతర సిబ్బంది అదనపు ఎస్పి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

# పేదలంటే చంద్రబాబుకు గిట్టదు - పేదల పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్

## - పెత్తందారులకు ప్రతినిధి చంద్రబాబు - జగన్ పాలనకు సంఘీభావంగా కదిరిలో భారీ బైకు ర్యాలీ - కదిరిలో ఉత్సాహంగా కార్యకర్తలు, నాయకులతో కలిసి బైకు నడిపిన ఎమ్మెల్యే - అడుగడుగునా అడ్డు తగులుతున్న చంద్రబాబు - ఎమ్మెల్యే పివి.సిద్దారెడ్డి

కదిరి, మే 29 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల అభ్యున్నతి కొరకు వారి సంక్షేమానికి పాటుపడుతూ నిరంరతం రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతుంటే జీర్ణించుకోలేనిచంద్రబాబు అడుగడుగునా అడ్డు తగులుతున్నారని, బాబుకు పేదలంటే గిట్టదని ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి తీవ్రస్థాయిలో ఆరోపించారు. సీఎం పాలనకు నాలుగేళ్లు పూర్తి అయిన సందర్భంగా జగన్ పరిపాలనకు సంఘీభావంగా సోమవారం కదిరి పట్టణంలో భారీ బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా వైకాపా శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేశారు. ముందుగా బైక్ ర్యాలీ ఆర్అండ్‌బి అతిథి గృహం నుంచి ప్రారంభమై కాలేజ్ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, ఇందిరమ్మ ర్కిల్, జీవిమాన్ సర్కిల్, ఇక్బాల్‌రోడ్డు, కోనేరు సర్కిల్, రాయల సీమ సర్కిల్, టవర్‌క్లాక్ మీదుగా మున్సిపల్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. అక్కడ దివంగత నేత వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని పెత్తందారులకు ప్రతినిధి నారా చంద్రబాబునాయుడని తెలిపారు. గడిచిన నాలుగేళ్లలో పేదలకు అండగా నిలబడుతూ వారికి అన్ని రకాలుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సహాయ సహకారాలు అందజేస్తూ ముందుకు వెళ్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత బడుగు బలహీన వర్గాలు గర్వంగాతలెత్తుకుని బ్రతుకుతున్నారన్నారు. వారికి అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పించాలన్నారు. పేదవారికి సంఘీభావంగా బైకు ర్యాలీ నిర్వహించామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమానికి పాటుడపతున్నారని అయితే జీర్ణించుకోలేని చంద్రబాబు అడుగడుగునా అడ్డు తగులుతూ ఇష్టాను సారంగా విమర్శళు చేస్తున్నారని, ఇది సరైన పద్దతి కాదని హితవు పలికారు. పేదలకు ఇస్తున్న పట్టాలపై చంద్రబాబు హేళనగా మాట్లాడుతూ సమాదులని చెప్పి వక్రభాష మాట్లాడు తున్నారని విమర్శించారు. పేదలను అవమానించే కార్యక్రమంగా చంద్రబాబు చేస్తున్నారన్న విషయం ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. 14 సంవత్సరాలు సీఎంగా ఉన్న చంద్రబాబు పేదలకు ఒక్క అడుగు స్థలం ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. లక్షలాది మందికి ఇంటి పట్టాలతోపాటు ఇళ్లు నిర్మిస్తున్నది వైకాపా సర్కారే నని తెలిపారు. రాజధాని ప్రాంతంలో 50వేల మందికి ఇంటి పట్టాలు అందజేశామన్నారు. గడిచిన రెండు సంవత్సరాలుగా చంద్రబాబు కోర్టులకు వెళ్లి అడ్డు తగిలారని విమర్శించారు. వాటన్నింటిని అధిగమించి రాజధాని అమరావతి ప్రాంతంలో పేదలకు అండగా ఉండాలన్న సంకల్పంతో ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 50వేల మందికి లక్షలు విలువ చేసే ఇంటిపట్టాలను అందజేశారన్నారు. కదిరి నియోజకవర్గంలో 3వేల మందికి పట్టాలు ఇచ్చారని, మరో 2వేల మందికి ఇవ్వడానికి సిద్ధంగాఉన్నామన్నారు. మండలాల్లో పేదవారి 6వేల ఇళ్లు నిర్మిస్తున్నామన్నారు. ఇవన్నీ కూడా గడిచిన నాలుగు సంవత్సరాల్లో చేసిన వని చంద్రబాబు ఉత్తుత్తి మాటలు పలుకుతూ ప్రజలను అయోమయంలోకి నెట్టేస్తున్నారని, మంచిని చెడుని ప్రజలు గమనించాలన్నారు. వైకాపా ప్రభుత్వం కుల మతాలకు అతీతంగా సంక్షేమ వథకాలు అందజేస్తూ ఎక్కడ కూడా వివక్షతకు తావు లేకుండా బిటిపి పద్దతి ద్వారా నేరుగా అర్హులైన లబ్దిదారులకు అందజేస్తున్నారన్నారు. ఒకవైపు రాష్ట్ర పరిస్థితి ఇబ్బందిగా ఉన్నప్పటికీ గత సార్వత్రిక ఎన్నికల్లో ఏవైతే హామీలు ఇచ్చామో ఆ హామీ లన్నింటినీ తూచా తప్పకుండా నెరవేరు స్తున్నామన్నారు. బైకు ర్యాలీ విజయ వంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవా దాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కదిరిలో భారీ బైక్ ర్యాలీలో ఎంఎల్‌ఏ సిద్ధారెడ్డి, వైకాపా నాయకులు

# హోరెత్తిన ఫ్లైఓవర్ లైటింగ్ వేడుకలు

## - హాజరైన ఎమ్మెల్యే అనంత, జిల్లా కలెక్టర్ గౌతమి ముఖ్యనేతలు

అనంతపురం సిటీ, మే 29 ప్రభాతవార్త

అనంతపురం నగరానికి తలమానికంగా గుర్తింపు పొం దిన ఫ్లైఓవర్‌పై సెంట్రల్ లైటింగ్‌ప్రారంభ వేడుకలు సంబ రాలు అంబరాన్ని అంటాయి. సోమవారం సాయంత్రం టవర్ క్లాక్ వద్ద సెంట్రల్ లైటింగ్ ప్రారంభ కార్యక్ర మంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిజిల్లా కలెక్టర్ గౌతమితో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, నిర్మాణ సంస్థ ఎస్ఆర్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బాణాసంచాల పేలుళ్లు, పూజా కార్యక్రమాల మధ్యన సెంట్రల్ లైటింగ్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, జిల్లా కలెక్టర్ గౌతమి, ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కుటుంబీకులు,ప్రజా ప్రతినిధులు, అధికారులు ఫ్లైవోరవ్‌పై పర్యటించారు. ఈ సందర్భంగాపెద్ద ఎత్తున నగర వాసులు తరలివచ్చి సంబరాల్లో పాల్గొ న్నారు. డిజె, హోరింగ్‌లతో యువత కేరింతలతో బాణాసంచా పేలుళ్లతో ఫ్లైఓవర్ ప్రాంతం హోరెత్తింది.











# రైతు భరోసా కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

## - సబ్సిడి వేరుశనగ పంపిణీని ప్రారంభించిన ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, మే 29 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం రైతుల కొరకు ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని సోదనపల్లి రైతు భరోసా కేంద్రంలో సబ్సిడి విత్తన వేరుశనగ కాలయ పంపిణీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతులకొరకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని గతంలో వేరుశనగ విత్తన కాయల కొరకు మండల కేంద్రాలకు వచ్చి రాత్రిళ్లు క్యూలో నిలబడే వారని, అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి వారు ఉన్న గ్రామాల్లోనే రైతులకు విత్తన కాయలు, ఎరువులు అన్ని సేవలను అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ.. నిజంగా రైతు భరోసా కేంద్రాలు ఏ విధంగా ఉపయోగపడుతున్నాయో చెప్పాలన్నారు. ఈ సందర్భంగా రైతులు తెలియజేస్తూ.. చాలా చక్కగా ఉపయోగ పడుతున్నాయని, పురుగుల మందులు కూడా రైతు భరోసా కేంద్రాల ద్వారా అందిస్తే బా గుంటుందన్నారు. కచ్చితంగా అధికారులతో మాట్లాడి అందుబాటులోకి పురుగులమందులు కూడా తెప్పిస్తామని ఆలూరు సాంబశివారెడ్డి తెలిపారు. ఈసందర్భంగా మండల వ్యవసాయ అధికారి చిన్నమ్మ మాట్లాడుతూ.. రైతు భరోసా కేంద్రం ద్వారా రైతు భరోసా పిఎం కిసాన్, పొలం బడి, తోటబడి, ఎరువుల పంపిణీ, పంట నమోదు, సూక్ష్మ బిందు సేద్య పరికరాలు పంపిణి, విత్తన పంపిణీ, మట్టినమూనా సేకరణ వంటి కార్యక్రమలు చేపడుతున్నామని ఆమె వివరించారు. అనంతరం ఆయన విత్తన కాయల నాణ్యతను పరిశీలించి రైతులకు పంపిణీ చేశారు. ఆయన వెంట ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మన శ్రీరామిరెడ్డి, ఎంపిపి యోగేశ్వరి, గ్రామ సర్పంచు గోపాల్‌రెడ్డి, ఎంపిపి చిన్న జయన్న, వ్యవసాయ సిబ్బంది అమరేష్, రాజారెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న ఆలూరు సాంబశివారెడ్డి



రైతులకు విత్తన కాయలు పంపిణీ చేస్తున్న దృశ్యం

# ప్రభుత్వ సబ్సిడి వేరుశనక్కాయలను సద్వినియోగం చేసుకోండి

## - ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

గార్లదిన్నె, మే 29 ప్రభాతవార్త

గార్లదిన్నె మండలం ఎగువపల్లి దగ్గర ఉన్న వైఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడి వేరుశనగ విత్తనకాయలను ఎమ్మెల్యే జొన్నల గడ్డ పద్మావతి ప్రారంభించి రైతులకు అందజేశారు. ప్రభుత్వం సబ్సిడిపై అందేస్తున్న వేరుశనగ విత్తన కాయలను రైతులు సద్విని యోగం చేసుకో వాలని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, మార్కెట్ యార్డుచైర్మన్ నారాయణరెడ్డి, మాజీ ఎంపిపి తరిమెల ప్రదీప్‌రెడ్డిలు సూచించారు. అనంతరం వారు మాట్లాుతూ. . రైతులసంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేవ పెట్టారన్నారు. గతంలో వేరుశనగ విత్తన కాయల కోసం రాత్రిళ్లు వచ్చి క్యూలో నిలబడే వారని కానీ ముఖ్యమంత్రి జగన్ వచ్చిన తర్వాత సచివా లయ వ్యవస్థ తోపాటు ఆర్‌బికెలను ఏర్పాటు చేసి రైతులకు వద్దకే సంక్షేమ పథకాలు అంది స్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ వెంకటరాముడు, మండలక న్వీనర్ నరేంద్రరెడ్డి, ఎంపిపి వెంకటనారాయణ, జడ్పిటిసి సంధ్యారాణి, సింగిల్ విండో సుధాకర్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు ధూదేకుల షాకిర, పిల్లల జయలక్ష్మి పత్రా నాగరత్నమ్మ, సర్పంచులు ఎఎబి కమిటీ సభ్యులు, మండల వ్యవసాయాధి కారిసోమశేఖర్, ఎంపిడిఓ తేజోష్ణ, ఎఈఓ, ఆర్బికె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



: వేరుశనగ విత్తన కాయలను రైతులకు అందజేస్తున్న ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

# క్రికెట్ బెట్టిం ముఠా అరెస్ట్

## -రూ.10 లక్షల నగదు, 14 ఆండ్రాయ్‌ఫోన్‌లు, రెండు ల్యాప్‌టాప్‌లు, ఫర్చ్యూనర్ కారు స్వాధీనం -వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ్ రెడ్డి

పుట్టపర్తి, మే 29, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా పరిధిలోని పెనుకొండ డివిజన్ కియా పోలీ స్ స్టేషన్ పరిధిలో పెద్ద ఎత్తున క్రికెట్ బెట్టింగ్ ముఠాను పోలీసులు అదుపు లోకి తీసుకున్నారు. సదరు వివరాలను జిల్లా ఎస్‌పి ఎస్.వి.మా ధవరెడ్డి సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ, ఈ నెల 23వ తేదిన కియాస్టేషన్ పరిధిలో ఒక వ్యక్తి క్రికెట్ బెట్టింగ్‌లో మోసపోయానని స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు పలువురు వ్యక్తులను తెలంగాణ రాష్ట్రం సూర్యపేట, విజయవాడ పరిసరాల్లో క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకులను అదుపులోకి తీసు కున్నట్లు తెలియజేశారు. వీరిలో కంపా గౌతమ్ అలియాస్ బాబీ అను వ్యక్తి ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా చంద్రాయ మండలం మేడ గ్రామానికి చెందిన అంబాజీ ధర్మారావు, విజయవాడ, మాచారం ఆంజనేయ స్వామి టెంపుల్ వద్ద ఉన్న కారుడ్రైవర్ పొదల అరుణ్‌కుమార్, కృష్ణాజిల్లా చాత్రయ మండ లం, ఆరుగుల పేటకు చెందిన డి.మహేష్, విజయవాడ, గుణదల వైఎస్ఆర్‌కాలనీకి చెందిన కొండపర్ల కపిల్‌దేవ్, విశాఖపట్నం అల్లీపూరంకు చెందిన మాచర్ల శ్రీహరి, కృష్ణాజిల్లా చాత్రయ మండలం సోమవరం గ్రామా నికి చెందిన రాజులపాటి వంశీకృష్ణ, రౌతు గోపాల కృష్ణలు గ్రూప్‌గా ఏర్పడి ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ బెట్టింగ్‌లు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. వీరి వద్ద నుండి రెండు ల్యాప్‌టాప్‌లు, 14 ఆండ్రాయిడ్ మొబైల్స్, రూ.10, 02,000ల నగదుతో పాటు ఒక టయోట ఫర్చ్యూనర్ కారును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌పి తెలియజేశారు. వీరు gaamaexchage.com Maathaexchange.com వెబ్ సైట్ల నుండి మారుతి ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ యాప్ ద్వారా కార్యకలాపాలు సాగిస్తున్నట్లు తెలియజేశారు. గౌతమ్ అలియాస్ బాబీ ఈ 7 మందికి భోజన సదుపా యాలతో పాటు ఖర్చులు, నెలకు రూ.15 వేల జీతం కూడా ఇస్తున్నట్లు తెలియజేశారు. ఇందులో 913308777 నెంబర్ ద్వారా మారుతి ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ను ప్రచారం చేస్తుంటాడని, బెట్టింగ్ ఆడే కష్టమర్ కోసం వాట్సాప్ నెంబర్ 6304 650727 నెంబర నుండి ఫోన్‌పే నెంబర్లు పెడతాడని, దానికి కష్ట మర్లు ఫోన్‌పే చేసి స్క్రీన్ షాట్ పెట్టడం ద్వారా యూజర్ ఐడి, పాస్‌వర్డ్ పొందు తారని, దానిని ఆన్‌లైన్‌లో లాగిన్ ఐ ఆ రోజు జరిగే ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్‌కి బెట్టింగ్ నిర్వహిస్తారన్నారు. పై విధంగా క్రికెట్ బెట్టింగ్ నిర్వహి స్తున్న 8 మందిని అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నామని, మిగిలిన విసాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ప్రజలు కూడా ఇలాంటి బెట్టింగ్‌ల జోలికి వెళ్ళకుండా జాగ్రత్త పడాలని ఎస్‌పి సూచించారు. ఈ క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకులను అరెస్ట్ చేసిన పోలీస్ సిబ్బంది పెనుకొండ సిఐ కరుణాకర్, కియా పోలీస్ స్టేషన్ ఎస్ఐ కె.వెంకట రమణ, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఆదినారాయణ, మారుతి, కానిస్టేబుళ్ళు రమేష్, నరసింహా, లక్ష్మినారాయణ రెడ్డి, దస్తగిరి, రామకృష్ణలను ఎస్‌పి తగిన రికార్డులతో సత్కరించారు.



మాట్లాడుతున్న జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి



బెట్టింగ్‌లో పట్టుబడ్డ డబ్బులు, సెల్‌ఫోన్‌లు, లాప్‌టాప్‌లు

# రైతు సంక్షేమమే సీఎం జగనన్న ప్రభుత్వ లక్ష్యం

## - రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతు వద్దకే వేరుశనగ విత్తన పంపిణీ - మంత్రి ఉషాశ్రీ చరణ్

కళ్యాణదుర్గం, మే 29 ప్రభాతవార్త

.రైతు సంక్షేమమే మన సీఎం వైఎస్ జగనన్న ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర స్త్రీ, శిశుసంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని పాలవాయి గ్రామంలో విత్తన వేరుశనగ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో వేరుశనగ పక్క రాష్ట్రలకు తరలివెళ్లేది అని ఆరోపించారు. టీడీపీ ప్రభుత్వంలో రైతులు వేరుశనగ కోసం పడిగాపులు కాసేవారని విమర్శించారు. నేడు వైసీపీ ప్రభుత్వంలో సీఎం వైఎస్ జగన్ నేరుగా రైతుల వద్దకే వేరుశనగ అందజేస్తున్నారన్నారు. త్వరలో పెట్టుబడి సాయం కింద రైతు భరోసా అందిస్తున్న ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. అనంతరం వేరుశనగ విత్తనం పిపణీ కార్యక్రమాన్ని మార్కెట్‌యార్డు చైర్మన్ తిమ్మరాజమ్మ, ఎంపిపిలతో కలిసి ప్రారంభించారు. అనంతరం వి త్తన వేరుశనగ నాణ్యతను పరి శీలించారు. నాణ్యమైన విత్తన వేరుశనగను ప్రతి రైతుకు అందజేసేలా చూస్తామన్నారు. విత్తన పంపిణీలో ఏమైనా స మస్యలు తలెత్తితే తక్షణమే పరిష్కరించి సక్రమంగా వేరు శనగ పంపిణీ జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించా రు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, సర్పంచు గోపాల్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



విత్తన కాయలను పంపిణీ చేస్తున్న మంత్రి ఉషాశ్రీచరణ్

# రైతు సంక్షేమమే జగనన్న ప్రభుత్వ లక్ష్యం

## - రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతు వద్దకే వేరుశనగ విత్తనం

పెనుకొండ, మే 29 ప్రభాతవార్త

.రైతు సంక్షేమమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ పేర్కొన్నారు. సోమవారం మండల వ్యవసాయ అధికారి కార్యాలయం వద్ద విత్తన వేరుశనగ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ. రైతులకు ఖరీఫ్ వేరుశనగ విత్తనాలను రాయితీపై పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల వద్దకే విత్తనాలు అందిస్తున్నామన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని కోరారు. అనంతరం డాక్టర్ వైఎస్ ఆర్ రైతు భరోసా సంచికను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడి స్వయం ప్రభ, ఎంపిడిఓ శివశం కరప్ప, వ్యవసాయ అధికారి సురేంద్రనాయక్, మండల పార్టీ కన్వీనర్ నాగలూరు బాబు, పట్టణపార్టీ కన్వీనర్ బోయ నరసింహులు, నాయకులు రామ్మోహన్‌రెడ్డి, కొండలరాయుడు, ప్రకాష్‌రెడ్డి, రామాంజినేయులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



విత్తన వేరుశనగను రైతులకు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నారాయణ

# రైతుల సంక్షేమమే జగనన్న ప్రభుత్వ లక్ష్యం

## - ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

గుత్తి, మే 29 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా రైతుల సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వం పలు సంక్షేమ పథ కాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వన్నెదొడ్డి గ్రామ సచివాలయ పరిధిలో సోమవారం సర్పంచు బేడల లక్ష్మీదేవి ఆధ్వర్యంలో రైతు భరోసా కేంద్రంలో వేరుశనగ విత్తన పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 శాతం రాయితీతో రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేస్తున్నామన్నారు. రైతు భరోసా కేంద్రా ల్లో పేర్లు నమోదు చేసుకున్న రైతుల ఆయాకేంద్రాల్లో విత్తనాలు పొందాలని ఆయన సూచిం చారు. రైతుభరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయ డం జరుగుతు ందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి విశాలా క్షి , వ్యవసాయ శాఖ ఎడిఎ నారాయణనాయక్, ఎఓ ముస్తాక్ అహమ్మద్, వైకాపా ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి ప్రవీణ్ కుమార్, మాజీ మార్కెట్‌యార్డుచైర్మన్ మల్లయ్యయాదవ్, అగ్రిబోర్డు చైర్మన్ రామరంగారెడ్డి, జిల్లా నాయకులు బేడల వెంకటరాముడు, సుభాష్‌రెడ్డి, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే వైవిఆర్ విత్తన పంపిణీ చేస్తున్న దృశ్యం

# ఢిల్లీలో సీఎం జగన్‌కు వీడ్కోలు పలికిన ఎంపి రంగయ్య



సీఎంకు వీడ్కోలు పలుకుతున్న ఎంపి రంగయ్య

అనంతపురం, మే 29 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ముగించు కుని సోమవారం ఆంధ్రకు తిరుగు ప్రయాణం అయ్యారు. ఢిల్లీలో రాష్ట్ర సమస్యలపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతో పాటు పలువురిని సీఎం కలిశా రు. నూతన పార్లమెంట్ భవన సముదాయం ప్రారంభోత్సవ కార్యక్రమంలోపాల్గొన్నారు. సీఎం ఢిల్లీ నుంచి తిరుగు ప్రయాణమైన సంద ర్భంగా ఢిల్లీ విమానాశ్రయంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అనం తపురం ఎంపి రంగయ్య, హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ తదితర లోక్ సభ సభ్యులు వీడ్కోలు పలికారు.

# రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

## - ప్రకృతి వ్యవసాయాన్ని పరిశీలించిన ఎస్సీ కార్పోరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ చిన్నరాముడు

రాప్తాడు, మే 29 ప్రభాతవార్త

మండల పరిధిలోనే హంపాపురం గ్రామంలో సోమవారం ఎస్సీ కార్పోరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ చిన్న రాముడు ప్రకృతి వ్యవ సాయం చేసే ఎస్సీ రైత ులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. రైతులు ఏ విధంగా ప్రకృతి వ్యవసాయం చేస్తారో వారితో మాట్లాడి వారికి అవసరమ య్యే విత్తనాలు, పరికరాలు పూర్తిగా 100 శాతం సబ్సిడితో పంపిణీ చేస్తామని తెలియ జేశారు. రైతులంతా ప్రకృతి వ్యవసాయ పద్దతులు పాటించడం వలన ఆరోగ్యంతోపాటు అధిక రాబడిని పొందవచ్చని తెలిపారు. కొద్దిమంది రైతు లు భూములు కూడా పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌తో మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభాకర్‌రావు, ఈడి ఎస్సీసి కార్పోరే షన్, లక్ష్మానాయక్, డిపిఎం ప్రకృతి వ్యవసాయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పంటలను పరిశీలిస్తున్న ఎస్సీ కార్పోరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ చిన్నరాముడు

# జగనన్న మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీలన్నీ అమలు

## సంక్షేమ పథకాలు అంటే జగనన్న...జగనన్న అంటే సంక్షేమ పథకాలు - జగనన్న వైపే ప్రజలు చంద్రబాబు మాటలు ఎవరు నమ్మరు - ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

బుక్కరాయసముద్రం, మే 29 ప్రభాతవార్త

జగనన్న ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామిని తూచాతప్పకుండ అమలు చేశారు. చంద్రబాబునాయుడు విడు దలవారిగా ఇస్తున్న మేనిఫెస్టోను ప్రజలు ఎవరు నమ్మరని శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే జొన్నల గడ్డ పద్మావతి అన్నారు. సోమవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయ లేదా అని అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతూ మేనిఫెస్టో అంటే దివంగత నేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి అని ఇచ్చిన పథకాలని మాటప్రకారం నెరవేర్చారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిం చారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 2019 లో ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం నవరత్నాలలో భాగంగా అన్నీ నెరవేరుస్తూ ప్రజలు ఆఫీసుల చుట్టూతిరగకుండ ఇంటివద్దకే పాలను అందిస్తూ ప్రతి ఇంటికి వాలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథపంలో నడిపిస్తు న్నారు. 2014లో చంద్రబాబునాయుడుని నమ్మి రుణమాఫీ అవుతుందేమోనని ప్రజలు ఓట్లు వేసి గెలిపించారు కానీ 5 సంవత్సరాల్లో ప్రజలకు చేసింది ఏమిలేదన్నారు. అందుకు 2019లో ప్రజలు తగిన బుద్ధిచెప్పి ఓడించారు. 2019లో జగనన్న మీద నమ్మకంతో ప్రజలు భారీ మెజారిటీలతో గెలిపిం చారు. చంద్రబాబునాయుడు గతంలో ఇచ్చిన మేనిఫెస్టోను నెరవేర్చక పోవడంతోపాటు అది మరచి పోయారనుకొని విడుదలవా రీగా మేనిఫెస్టోను విడుదల చేస్తానని చెప్పారు .గతంలో నిరుద్యోగ భృతి అన్నారు ఇవ్వలేదు, జన్మ భూమి కమిటీ పేరుతో ప్రజల ను ఇబ్బంది పెట్టారన్నారు. ఈ కార్యక్ర మంలో వైసీపీ నాయకులు ఆలూరి రమణారెడ్డి, రాజశేఖ ర్‌రెడ్డి, పెద్దవెంకటరెడ్డి, ఎంపీపీ సునీత, సర్పంచు పార్వతి, ఉపసర్పంచు వరలక్ష్మి, ఎంపిటీసీ కాలవ వెంకటలక్ష్మి, నాయకులు ముత్యాలుశీనా, చికెన్ నారాయణస్వామి, పూలనారాయణస్వామి, పెద్దకొండయ్య, పురుషోత్తం, మనేరి కొండమ్మ, నరేష్, బుల్లే నారాయణ స్వామి, ఎంపిటీసీ బుల్లే సుజాత, బుల్లేరాజ, సాకే లక్ష్మినారాయణ, జంతులూరు రామ్మోహన్‌రెడ్డి, రంగా, శేషానందరెడ్డి, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ కాటమయ్య, కాలవ సాయి, దయ్యాల కుంటపల్లి శివారెడ్డి, గంగరాజు, గాందీనగర్ ప్రసాద్, పూల రంగా, తోపాటు వివిద శాఖల అదికారులు నాయకులు కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.



గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మావతి

# సంక్షేమ ఫలాలే సంఖ్య బలాన్ని పెంచుతాయి - శాసనసభ్యుడు డాక్టర్ తిప్పేస్వామి

మడకశిర టౌన్, మే 29 ప్రభాతవార్త

జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పతకాలు పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు అందించిన ఫలాలే ఎన్నికల్లో గెలుపుకు నాందిగా మారి సంఖ్యా బలాన్ని పెంచనున్నాయని ఎమ్మెల్యే తిప్పేస్వామి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సుభిక్ష పాలనలో నాలుగు సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో పార్టీశ్రేణితో కూడి శాసనసభ్యుడు డాక్టర్ తిప్పేస్వామి, బైక్‌ర్యాలీ చేపట్టారు. తొలుత అమరాపురం బస్టాండ్ సర్కిలలోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం ర్యాలీ నిర్వహించారు. జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో మును పెన్నడూ లేని విధంగా సుభిక్ష సుస్థి తర పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తూ దేశంలోనే ఆదర్శంగా ఉంటుందని పేర్కొన్నారు.



బైక్‌లో ర్యాలీగా వస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి